

శ్మశాన స్థల వివాదం పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి-గోపవరం

బద్వేలు మండల పరిధిలోని చింతలచెరువు గ్రామ రెవెన్యూ పొలంలో గతంలో అధికారులు శ్మశాన వాటికకు శ్రీనివాసపురం, శివరామ నగర్ గ్రామాలకు 0.53 సెంట్ల స్థలం ప్రభుత్వం కేటాయించింది. అప్పటి నుండి రెండు గ్రామాల ప్రజలు శ్మశాన వాటికగా ఉపయోగించుకుంటున్నారు. ఇటీవల ఒక సమాధి నిర్మాణ విషయంలో రెండు గ్రామాల మధ్య వివాదాలు మనస్పర్ధలు చోటు చేసుకున్నాయి. రెండు గ్రామాల మధ్య శ్మశాన వాటికను విభజించి సమస్యను పరిష్కరించాలని తహశీల్దార్‌కు శ్రీనివాసపురం గ్రామస్తులు వినతి పత్రం సమర్పించారు.



మాట్లాడుతున్న గ్రామస్తులు

జిల్లాలో తాగునీటి ఎద్దడిని నివారించాలి : సిపిఎం

ప్రజాశక్తి-కడప అర్బన్

జిల్లాలో తాగునీటి ఎద్దడిని నివారించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ అన్నారు. గురువారం సిపిఎం జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మైదుకూరు, కడప నగరంలో మంచినీటి సమస్య తీవ్ర రూపం దాలుస్తోందని పాలకులు, అధికారులకు ముందు చూపు లేకపోవడంతోనే నీటి సమస్య ఉత్పన్నమవుతోందని పేర్కొన్నారు. ఈ సంవత్సరం ఖరీఫ్, రబీ సీజన్లో జిల్లాలో తగినంత వర్షపాతం లేకపోవడంతో కుందు, పెన్నా నదులు ఎండిపోయాయని చెప్పారు. వర్షాలు లేకపోవడం ఒక కారణమైతే, ఇసుకను నదులలో నుంచి తోడువేసి ఎక్కడపడితే అక్కడ డంపింగ్ చేయడం వల్ల ఇలాంటి క్లిష్ట పరిస్థితులు ఏర్పడ్డాయని తెలిపారు. ఈ విషయం పాలకులకు, అధికారులకు తెలిసినా కూడా ఏప్రిల్, మేలో మంచినీటి సమస్యపై ఏమాత్రం శ్రద్ధ పెట్టడం లేదని పేర్కొన్నారు. కడప నగరంలో 5, 6 రోజులకు ఒకసారి నీటిని సరఫరా చేస్తున్నారని తెలిపారు. అది కూడా సరిపడా రావడం లేదని, మైదుకూరు, కడప నగరంలో చాలా ప్రాంతాల్లో నీటి సమస్య ఉందని తెలిపారు. ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారని, కొన్ని ప్రాంతాలకు ట్యాంకర్లు కూడా రావడం లేదని పేర్కొన్నారు. నగర ప్రజానీకం మంచినీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని చెప్పారు. నీటి సమస్య పరిష్కారానికి యుద్ధ ప్రాతిపదికన బోర్లు వేయాలని, ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని పేర్కొన్నారు. నీటి సమస్య పరిష్కారానికి ఎన్నికల కోడ్ నుంచి మినహాయించాలని చెప్పారు. జిల్లా ఉన్నతాధికారులు శ్రద్ధ పెట్టాలని కోరారు శాశ్వత నీటి సమస్యను పరిష్కరించడంలో పాలక ప్రభుత్వాలు విఫలం చెందాయని ధ్వజమెత్తారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రామ్మోహన్, కమిటీ సభ్యులు దస్తగిరి రెడ్డి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న చంద్రశేఖర్

ప్రత్యేక కేటగిరీ ఓటర్లకు సదుపాయాలు

- జిల్లా ఎన్నికల అధికారి వి.విజయ్ రామరాజు

ప్రజాశక్తి-కడప

సాధారణ ఎన్నికల ఓటింగ్ సమయంలో ప్రత్యేక కేటగిరీకి చెందిన విభిన్నప్రతిభావంతులు, సీనియర్ సిటీజన్లు, ట్రాన్స్‌జండర్ ఓటర్లకు అసౌకర్యం కలగకుండా సదుపాయాలు కల్పించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.విజయ్ రామరాజు రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో జెసి గణేష్ కుమార్, కడప నగర కమిషనర్ ప్రవీణ్ చంద్, అన్ని నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులతో సాధారణ ఎన్నికల సన్నద్ధతపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో మోడల్ కోడ్ ఆఫ్ కాండెక్ట్‌ను పకడ్బందీగా అమలు చేయాలని, ఎక్కడా ఎంసిసి ఉల్లంఘన జరగకుండా చూడాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న 2035 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ సమయంలో ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఏప్రిల్ 5వ తేదీ లోపు అన్నిరకాల ఏర్పాట్లను సంబంధిత ఎఆర్‌ఒల ద్వారా సిద్ధం చేసుకోవాలన్నారు. ముఖ్యంగా అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద టాయిలెట్లు, తాగునీరు, ట్రాన్స్పోర్టేషన్, షామియానాలు, పార్కింగ్ ప్లేస్, ఫస్ట్ ఎయిడ్ బాక్సులు, సూచిక బోర్డులను ఖచ్చితంగా ఏర్పాటు చేయాలన్నారు. ప్రత్యేకించి దివ్యాంగులు, సీనియర్ సిటీజన్లు, ట్రాన్స్ జెండర్ ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా గ్రౌండ్ ఫ్లోర్ ప్రధాన్యతతో పోలింగ్ బూత్ లను ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద.. కొన్ని కుర్చీలు, వీల్ చైర్లు, హాండ్ హెూల్డ్ వాకింగ్ ర్యాంపుల సదుపాయాల కల్పన తోపాటు ఎన్జీవో సంఘాల నుండి స్వచ్ఛంధ సేవా కార్యకర్తలు, ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్., స్కౌట్ గైడ్‌ల సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. హోమ్ ఓటింగ్‌కు సంబంధించి మంచానికి పరిమితమైన, 85 ఏళ్లు దాటిన వారి డేటాను, పోలింగ్ కేంద్రాలకు వెళ్లలేని విభిన్న ప్రతిభావంతులైన ఓటర్ల డేటా సేకరణ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఓటింగ్ శాతం పెంచడంపై ఆర్వోలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు.



మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల అధికారి విజయ్‌రామరాజు

మూల్యాంకన కేంద్రంలో సౌకర్యాలు కల్పించాలి

- మాజీ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి



డిఇఒకు వినతి పత్రం అంజేస్తున్న, మాజీ ఎమ్మెల్సీ, ఎన్‌టియు నాయకులు

ప్రజాశక్తి-కడప అర్బన్

పదవతరగతి స్పాట్ వ్యాల్యూషన్ ఏప్రిల్ ఒకటి నుంచి ప్రారంభమవుతున్న సందర్భంగా అక్కడ సౌకర్యాలు కల్పించాలని మాజీ ఎంఎల్‌సి కత్తి నరసింహారెడ్డి, ఎస్‌టియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఇలియాస్‌బాష, సంగమేశ్వర రెడ్డి కోరారు. గురువారం డిఇఒ అనురాధకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవి దృష్ట్యా కేంద్రంలో చల్లని నీరు, మజ్జిగ, ఫ్యాన్లు, వీలైతే కూలర్లు ఏర్పాటు చేయాలని కోరారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే వారికి, న్యూరో సర్జరీ, ఓపెన్ హార్ట్ సర్జరీ చేయించుకున్న వారికి, చంటి బిడ్డల తల్లులకు, నూతనంగా పదోననతి పొందిన వారికి స్పాట్ వ్యాల్యూషన్ నుంచి మినహాయింపు కల్పించాలని కోరారు. పదవతరగతి పరీక్షలు విజయవంతంగా పూర్తి చేసిన డిఇఒను అభినందించారు. కార్యక్రమంలో ఎస్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు రఘునాధరెడ్డి, కార్యవర్గ సభ్యులు కె.సురేష్‌బాబు, కంభం బాల గంగిరెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ జి.చెన్న కేశవరెడ్డి, హౌస్ బిల్డింగ్ సోసైటీ అధ్యక్షులు విశ్వనాథరెడ్డి, జిల్లా ఆర్థిక కార్యదర్శి రామమోహన్, కార్యవర్గ సభ్యులు రాజేంద్ర పాల్గొన్నారు.

వివేకాను హత్య చేసిన వ్యక్తికి సునీత మద్దతు : ఎమ్మెల్యే



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి

ప్రజాశక్తి-కడప

వివేకానందరెడ్డిని హత్య చేసిన వ్యక్తికి సునీత మద్దతు ఇవ్వడం బాధాకరంగా ఉందని కమలాపురం ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి అన్నారు. గురువారం కడపలోని వైసిపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హత్య వెనుక ఎవరున్నారనేది అందరికీ బాగా తెలుసన్నారు. చంద్రబాబు వీరి వెనుక ఉండి రాజకీయాలు చేయాలనుకుంటున్నారన్నారు. చంద్రబాబు అండ్ కో వివేకా హత్య కేసుతో సంబంధం ఉందని చెప్పారు. వివేకా హత్య కేసులో నిందితుడికి సునీత మద్దతు ఇవ్వడం బాధాకరమన్నారు. తాను నేరుగా నేనే చంపాను అంటున్న అతనికి మద్దతు ఇచ్చి బెయిల్ కూడా ఇప్పించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. దీని వెనుకల ఎవరున్నారు అనేది ప్రజలకు బాగా తెలుసన్నారు. టిడిపి ప్లాన్‌తో వివేకా హత్య జరిగిందన్నారు. దస్తగిరి స్వయంగా హత్య చేశానని ఒప్పుకున్నాడన్నారు. దస్తగిరికి బెయిల్ వచ్చేదానికి టిడిపి ప్రమేయం కూడా ఉందన్నారు. టిడిపికి జనసేన, బిజెపితో ప్రత్యక్షంగా పొత్తు, పరోక్షంగా కాంగ్రెస్‌తో బాబుకు పోత్తుందన్నారు. ఎన్ని పార్టీలు ఏకమైన వైసిపిని ఏమి చేయలేరని తెలిపారు. సమావేశంలో వైసిపి నాయకులు పులి సునీల్ కుమార్ పాల్గొన్నారు.



పిల్లలతో మాట్లాడి సమస్యలు తెలుసుకుంటున్న జడ్జి బాబాఫక్రుద్దీన్

శిశు గృహాన్ని సందర్శించిన జడ్జి

ప్రజాశక్తి-కడప

సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ సెక్రటరీ ఎస్.బాబా ఫక్రుద్దీన్ గురువారం కడప నగరం కొండాయపల్లిలోని శిశు గృహాన్ని సందర్శించారు. వేసవి కాలంలో పిల్లల ఆరోగ్యం విషయం పట్ల ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అక్కడున్న సిబ్బందికి, అధికారులకు సూచించారు. శిశు గృహంలో ఉన్న పిల్లల వివరాలను వారికి అందుతున్న సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. వేసవిలో పిల్లల ఆరోగ్య విషయాల పట్ల ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. బాలల సంరక్షణ కొరకు స్నేహపూర్వక న్యాయ సేవలు పథకం 2015 వివరించారు. ఏవైనా సమస్యలు ఉంటే జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కడప వారికి సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

క్రీస్తును ఆదర్శంగా తీసుకోవాలి

ప్రజాశక్తి - కడప అర్బన్

నేటి తరం నాయకత్వం క్రీస్తును ఆదర్శంగా తీసుకోవాలని రెవరెండ్ ఫాదర్ గుడిమే దేవ సహాయం అన్నారు. గురువారం మాసాపేట సెయింట్ జాన్ చర్చిలో ఆరాధన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాయకులు ప్రజలకు మంచి సేవలు అందించాలని కోరారు. కార్యక్రమంలో శాంతి సేవా సొసైటీ వ్యవస్థాపకులు ప్రసాద్ పాల్గొన్నారు.

ఇసుక దోపిడీతోనే తాగునీటి సమస్య : కాంగ్రెస్

ప్రజాశక్తి-కడప

కడప నగరంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని అధికారులు వెంటనే పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.ఎ.సత్తార్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ కడప నగరంలో మార్చి నెలలోనే మంచినీటి సమస్య తీవ్రంగా ఉందని, ఏప్రిల్ మే నెలలో మరింత తీవ్రతరంగా మారకబోక ముందే తగు చర్యలు తీసుకోవాలని కమిషనర్‌ను కోరినట్లు తెలిపారు. మంచినీటి సమస్య పరిష్కార విషయంలో కడప నగరపాలక సంస్థ తీవ్రంగా విఫలమైందని విమర్శించారు. మంచినీటి సమస్య ఏర్పడటానికి ప్రధాన కారణం ఇసుక దోపిడీయేనన్నారు. ఇసుక దోపిడీని అరికట్టడంలో ప్రభుత్వ యంత్రాంగం పూర్తిగా వైఫల్యమైందని తెలిపారు. భూగర్భజలాలు పూర్తిగా అడుగంటి పోవడంతో మంచినీటి సమస్య తీవ్రంగా ఏర్పడిందన్నారు. యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుని మంచినీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు : కలెక్టర్

ప్రజాశక్తి-కడప

సాధారణ ఎన్నికల సందర్భంగా ఎన్నికల ప్రవర్తన నియమావళిని అనుసరించి ప్రసార మాధ్యమాల్లో ప్రసారమయ్యే రాజకీయ ప్రచార ప్రకటనలకు ముందస్తు అనుమతి తప్పనిసరని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.విజయ్ రామరాజు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎలక్ట్రానిక్ మీడియాలో రాజకీయ ప్రచార ప్రకటనలకు ముందస్తు అనుమతి ఇవ్వడంతో పాటు, చెల్లింపు వార్తలను ఈ కమిటీ పర్యవేక్షిస్తుందని, మీడియా ఉల్లంఘనలు కూడా గుర్తించి తగిన చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. రిజిస్టర్ కాబడిన జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీలు గానీ వారి తరఫున ఎన్నికల్లో పోటీ చేయు అభ్యర్థులు ఎలక్ట్రానిక్ మీడియాలో రాజకీయ ప్రచార ప్రకటనలను ప్రసారం చేసేందుకు అనుమతి కోసం నిర్ణీత నమూనాలో మూడు రోజులు ముందుగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. సినిమా హాళ్లలోనూ, ప్రయివేట్ ఎఫ్ఎం రేడియోలలో ప్రసారమయ్యే, ప్రచురితమయ్యే రాజకీయ ప్రచార ప్రకటనలు కూడా తప్పనిసరిగా ముందస్తు ధృవీకరణ పొందాల్సి ఉంటుందన్నారు. అలా కాకుండా ఎవరైనా ప్రకటనలు ఇస్తే ఎన్నికల సంఘం మార్గదర్శకాల నిబంధనల మేరకు సదరు ప్రకటనకయ్యే ఖర్చును సంబంధిత అభ్యర్థి ఖాతాలో జమ చేస్తామన్నారు.

అద్వితీయ ప్రతిభామూర్తి 'పుట్టపర్తి'



నారాయణాచార్యులు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బ్రౌన్ గ్రంథాలయ సిబ్బంది

ప్రజాశక్తి - కడప అర్బన్

పద్నాలుగు భాషల్లో పాండిత్యం కలిగి కవిగా, విమర్శకుడుగా, ఉపన్యాసకుడుగా, అనువాదకుడుగా, నాటకకర్తగా వెలుగొంది నూటికి పైగా గ్రంథాలు రచించిన అద్వితీయ ప్రతిభామూర్తి 'సరస్వతీపుత్ర' డాక్టర్ పుట్టపర్తి నారాయణాచార్యులని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య టి.రామప్రసాదరెడ్డి పేర్కొన్నారు. యోగివేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో గురువారం ఉదయం 'సరస్వతీపుత్ర' డాక్టర్ పుట్టపర్తి నారాయణాచార్యుల 111వ జయంతిని నిర్వహించారు. పుట్టపర్తి చిత్రపటానికి పూలమాల సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా టి.రామప్రసాద రెడ్డి మాట్లాడుతూ ఆధునిక తెలుగు సాహిత్యంలో రాయలసీమ కీర్తిని నలుదిక్కులా వెదజల్లిన మహాకవి డాక్టర్ పుట్టపర్తి నారాయణాచార్యులని, 14వ ఏట రచించిన 'పెనుగొండలక్ష్మి' కావ్యం ఆయనకు విద్వాన్ పరీక్షలో పాఠ్యాంశం కావడం సాహిత్య చరిత్రలోనే ఒక అరుదైన, అద్భుతమైన సంఘటనని అన్నారు. ప్రొద్దుటూరులోని అగస్త్యేశ్వరుని కావ్యనాయకుని చేసుకుని రచించిన 'శివతాండవ' కావ్యం ఆయనకు ఎనలేని కీర్తిప్రతిష్ఠలను సంపాదించిపెట్టిందన్నారు. ఆయన పండరీ భాగవతాన్ని ద్విపదలో రాశారని, రామకథను జనప్రియ రామాయణం అనే గేయకావ్యంగా మలచారని, అభ్యుదయ దక్పథంతో సామాజిక ఇతివత్తంతో మేఘదూతమనే కావ్యాన్ని రాశారన్నారు. సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సహాయ పరిశోధకులు డాక్టర్ భూతపురి గోపాలకష్ణ శాస్త్రి మాట్లాడుతూ పుట్టపర్తి గొప్ప ఉపన్యాసకులని, హాస్యంతో పాటు తనకున్న బహుభాషా పాటవాన్ని జోడించి చెప్పదలచుకున్న అంశాన్ని శ్రోతలకు ఆకట్టుకునేలా చెప్పేవారన్నారు.. మరో సహాయపరిశోధకులు డాక్టర్ చింతకుంట శివారెడ్డి మాట్లాడుతూ పుట్టపర్తి రాసిన జనప్రియ రామాయణానికి కేంద్రసాహిత్య అకాడమీ అవార్డు లభించిందన్నారు. నారాయణాచార్యులు సాహిత్య రచనలతోపాటు జానపదశ్కైలిలో గేయాలను కూడా రచించారన్నారు. కొత్తపల్లె రామాంజనేయులు మాట్లాడుతూ పుట్టపర్తి సంప్రదాయాన్ని గౌరవిస్తూనే ఆధునికతను ఆహ్వానించే దష్టి కలవారని, అలాంటి గొప్పకవి ఈ జిల్లావాడు కావడం గర్వకారణమన్నారు. కార్యక్రమంలో సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం జూనియర్ అసిస్టెంట్ ఆర్.వెంకట రమణ, పాఠకులు కుమారి శ్రీనిధి, అశోక్, గంగయ్య, మహేష్, రూప్‌రాజ్, నాగేంద్ర, అశోక్ కుమార్ పాల్గొన్నారు.

ప్రత్యేక అవసరాల పిల్లలను బడిలో చేర్చండి : డిఇఒ

ప్రజాశక్తి - కడప అర్బన్

ప్రత్యేక అవసరాలు గల పిల్లల స్థాయి గుర్తించి పాఠశాలలో చేర్పించాలని జిల్లా విద్యాశాఖ అధికారిణి అనురాధ, సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం మండల వనరుల కేంద్రంలో సహిత విద్య అవగాహన సదస్సు జిల్లా సహిత విద్యా సమన్వయ కర్త మిట్టా కేశవ రెడ్డి అధ్యకతన నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ దివ్యాంగులైన పిల్లల పట్ల దయతో, జాలితో వ్యవహరించడంతోపాటు వారిని సమీప పాఠశాలలో చేర్పించాలని చెప్పారు. వారికి అవసరమైన నైపుణ్యాలను అందించడంతోపాటు ప్రభుత్వం తరఫున అందాల్సిన సహాయ సహకారాలు, తోడ్పాటు అందించాలని సూచించారు. విజన్ 2025 లో భాగంగా ప్రతి ఒక్క విద్యార్థికి డిజిటల్ పరిజ్ఞానాన్ని అందించాలని తెలిపారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు వారి పనులు వారు చేసుకోవడంతో పాటు వారిలో ఉన్న నైపుణ్యాలను మెరుగు పరచాలని చెప్పారు. మెడికల్ డిపార్ట్మెంట్ వారు దివ్యాంగ విద్యార్థులకు అవసరమైన ఆరోగ్య సౌకర్యాలను, సలహాలను, సూచనలను అందివ్వాలని కోరారు. చట్టాలు, వారికి అందాల్సిన ప్రభుత్వ పథకాల గురించి రిమ్స్ వైద్యులు విష్ణు వందన, ఫక్రుద్దీన్, రిసోర్స్ పర్సన్లు శివ భరత్ రెడ్డి, బలరామిరెడ్డి, గంగులప్ప, విజయమ్మ, రవికుమార్ వివరించారు. కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్లు హెడ్మాస్టర్లు, సంక్షేమ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మెడికల్ ఉద్యోగులు పాల్గొన్నారు.

భుదవ్ ఆస్పత్రిలో అత్యాధునిక ప్లాస్టిక్ సర్జరీ

- డాక్టర్ సోమశేఖర్

ప్రజాశక్తి-కడప అర్బన్

నగరంలోని ఆర్‌టిసి బస్టాండ్ సమీపంలో ఉన్న భుదవ్ ఆసుపత్రిలో అత్యాధునిక ప్లాస్టిక్ సర్జరీ వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని ప్రముఖ ప్లాసిక్ట్ సర్జరీ వైద్యులు డాక్టర్ సోమశేఖర్ అన్నారు.



ఆస్పత్రిని ప్రారంభిస్తున్న భుదవ్

గురువారం ఆర్‌టిసి బస్టాండ్ సమీపంలో ఉన్న స్పెన్సర్ అవుట్ గేటు ఎదుట భుదవ్ ఆసుపత్రిని డాక్టర్ కుమారుడు భుదవ్ చేతులమీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ సోమశేఖర్ మీడియాతో మాట్లాడుతూ 2016 నుంచి కడపలో భుదవ్ ప్లాస్టిక్ సర్జరీ క్లీనిక్ ద్వారా సేవలు అందిసుతన్నామని పేర్కొన్నారు. ఇప్పుడు తమ సోంత భవనంలోకి మార్చామని చెప్పారు. ఎక్స్‌క్ల్యూజివ్ అడ్వాన్స్ ప్లాస్టిక్ సర్జరీ ఆసుపత్రిని ప్రారంభించామని తెలిపారు. ప్లాస్టిక్ సర్జరీకి సంబంధించి అన్ని సేవలు అందిస్తామని పేర్కొన్నారు. కాలిన గాయాలకు ఆధునికంగా వైద్యం అందించేందుకు ఆసుపత్రిని ప్రారంభించామన్నారు. ఐసియు, వెంటిలేటర్, షుగర్‌తో బాధపడేవారికి ప్రత్యేక ఆహార నియమాలను పాటించేలా చేసి ట్రాన్స్‌ప్లాంటేషన్ చేస్తామని తెలిపారు. ప్లాస్టిక్ సర్జరీ, హెయిర్ ట్రాన్స్‌ప్లాంట్, కాస్మటాలజి, హ్యాండ్ సర్జరీ, కాలిన గాయాలకు సేవలు అందిస్తున్నామని చెప్పారు. అవసరమైన తమ ఆసుపత్రికి వచ్చి సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆమంచి సాయిబాబా, రిటైర్డ్ తహశీల్దారు బొడిచర్ల శ్రీనివాసులు, రిషబ్, కేశవ, పలువురు వైద్యులు, శ్రేబిలాషులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

టిడిపిలో చేరిన వైసిపి కార్పొరేటర్లు

ప్రజాశక్తి - కడప అర్బన్

తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో వైసిపి మాజీ కార్పొటర్లు చైతన్య, సురేష్, మెస్ రాజశేఖర్, మాజీ కార్పొరేటర్ లక్ష్మీదేవి సోదరుడు కృష్ణ టిడిపిలో చేరారు. గురువారం జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు టిడిపి కడువ వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ విజయానికి కృషి చేయాలని పిలుపు నిచ్చారు.

నిబంధనలు పాటించని వారిపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-కడప అర్బన్

బ్రహ్మంగారిమఠంలోని పీఠాధిపతి మొదటి భార్య కుమారుడు నిబంధనలకు విరుద్ధంగా విధులు నిర్వర్తిస్తున్న తరుణంలో జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే తగు చర్యలు చేపట్టాలని కోరుతున్నామని పీఠాధిపతి రెండవ భార్య మారుతి మహాలక్ష్మి తెలిపారు. గురువారం ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ మఠాధిపతి నియామకం కోర్టులో ఉన్న తరుణంలో ప్రతి ఒక్కరూ కోర్టు నిబంధనలకు అనుగుణంగా నడుచుకోవాలన్నారు. ఈ విషయాన్ని విస్మరించి మఠంలో తమ ప్రత్యర్థులు గొడవలు చేసేందుకు శ్రీకారం చుట్టారన్నారు. సోషల్ మీడియా దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. ఈ విషయాన్ని ఎస్‌పికి ఫిర్యాదు చేశామన్నారు. కోర్టు ఆదేశాలు మేరకు నూతన మఠాధిపతి వచ్చేవరకు ప్రత్యర్థులు ఎలాంటి కార్యక్రమాలు చేసేందుకు అవకాశం ఇవ్వరాదని కోరుతున్నామన్నారు. ప్రత్యర్థుల కారణంగా తమకు ప్రాణహాని ఉందని,ఇందుకు తగిన పోలీసు రక్షణ కల్పించాలని కోరుతున్నామన్నారు. ఈ విషయంగా కలెక్టర్, ఎస్పీలు కల్పించుకుని బ్రహ్మంగారిమఠంలో ప్రశాంత వాతావరణం నెలకొనేలా చూడాలని విన్నవిస్తున్నామన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మన్సూర్ అక్బర్

ప్రజలు మార్పు కోరుకుంటున్నారు : 'మన్సూర్'

ప్రజాశక్తి-కడప అర్బన్ : రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం సాధించ బోతుందని, నియోజకవర్గంలో ప్రజలు ఆధారణ చూస్తుంటే మనవిజయం ఖాయమని, వైసిపి ప్రభుత్వ పాలనలో ఎపి ప్రజలు కష్టాలు పడ్డారని టిడిపి జిల్లా అధికార ప్రతినిధి మన్సూర్ అక్బర్ అన్నారు. గురువారం పాత బస్టాండ్‌లోని ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వ్యవస్థల్లో, విధానాల్లో మార్పును ప్రజలు స్పష్టంగాకోరు కుంటూన్నారన్నారు. యువతకు కావాల్సిన నమ్మకం, భరోసా సిఎం జగన్ మోహన్‌రెడ్డి ఇవ్వలేకున్నారని విమర్శించారు. రాష్ట్రాన్ని అప్పులపాలు చేయడం వలన ఒకటవ తారీఖున ఉద్యోగులకు జీతాలు, పెన్షన్ అందడం లేదని పేర్కొన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే సకాలంలో ఉద్యోగులకు జీతాలు, పెన్షన్ అందుతాయన్నారు. టిడిపి, జనసేన, బిజెపి చేతులు కలిపింది వ్యక్తి ప్రయోజనాలకు కాదని, దివాళా తీసిన రాష్ట్రానికి జవసత్వాలు అందించాలనే లక్ష్యంతో మూడు పార్టీలు జత కట్టాయన్నారు. సమావేశంలో జిల్లా మైనార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ షేక్ మంజూరు అహమ్మద్, నాయకులు రూపన గుడి హుస్సేన్, షరీఫ్ పాల్గొన్నారు.

యువతకు న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

ప్రజాశక్తి-కడప : ప్రధాని నరేంద్ర మోడీ నిరుద్యోగులకు కుచ్చుటోపి పెట్టారని డిసిసి అధ్యక్షులు గుండ్లకుంట శ్రీరాములు అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ యువతకు న్యాయం జరగాలంటే అది కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. త్వరలో జరగబోవు ఎన్నికల్లో నిరుద్యోగ యువత, ప్రజలు అందరూ కాంగ్రెస్ పార్టీని ఆదరించి తమ అమూల్యమైన ఓట్లను వేసి గెలిపించి రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయాల పిలుపునిచ్చారు. పదేళ్లుగా మోడీ 20 కోట్ల ఉద్యోగాలు ఇస్తానని హామీ ఇచ్చి వాటిని ఇవ్వకపోగా యువత నుండి 12 కోట్ల ఉద్యోగాలు లాగేసుకున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ హామీ మేరకు కేంద్ర ప్రభుత్వం పోస్టులలో 30 లక్షల ఖాళీ పోస్టులను భర్తీ చేస్తుందన్నారు. డిగ్రీ, డిప్లొమా వారికి అప్రెంటిస్ హక్కు కల్పిస్తూ సంవత్సరానికి రూ.లక్ష స్టైఫండ్‌గా ఇస్తుందన్నారు. విజ్ఞులు, యువత, మహిళలందరూ 2024 జరుగు సార్వత్రిక ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో ఇండియా కూటమిని గెలిపించాలనిమ కోరారు. రాహుల్ గాంధీని ప్రధాని చేయడం వల్ల దేశంలో ఉన్న అన్ని సమస్యలతో పాటు నిరుద్యోగ సమస్యను పరిష్కరించి దేశాన్ని అభివృద్ధి పదంలో తీసుకెళ్తుందని పేర్కొన్నారు.

సెలవు రోజుల్లోనూ విద్యుత్ బిల్లు కట్టొచ్చు

ప్రజాశక్తి-కడప : విద్యుత్ వినియోగదారుల సౌకర్యార్థం ఈ నెల 29, 31వ తేదీ సెలవు రోజులు అయినప్పటికీ జిల్లాలోని విద్యుత్ బిల్లుల వసూలు కేంద్రాలు పనిచేస్తాయని వినియోగదారులు బిల్లులు చెల్లించవ్చని ఎస్ఇ రమణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని విద్యుత్ వినియోగదారులు అందరూ వినియోగించుకోవాలన్నారు. విద్యుత్ బిల్లులను సకాలంలో చెల్లించి సంస్థ ఆర్థిక అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

ఘనంగా వైఎస్ఆర్‌టియుసి ఆవిర్భావ దినోత్సవం

ప్రజాశక్తి-కడప : వైసిపి జిల్లా కార్యాలయంలో వైఎస్ఆర్‌టియుసి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. 14వ సంవత్సరంలో అడుగు పెడుతున్న సందర్భంగా వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం వైఎస్ఆర్ టియుసి జెండాను వైసిపి జిల్లా అధ్యక్షులు సురేష్‌బాబు, నాగరాజు ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైసిపి నగర అధ్యక్షులు నారపురెడ్డి, నాయకులు నరసింహా, అంజి, సునీల్, రమేష్, శివా నాయక్, బంగారు నాగయ్య, సంపత్, చైతన్య, సునీత, లక్ష్మి నారాయణ, కిషోర్ పాల్గొన్నారు.

రంజాన్ వేళలు



ఇఫ్తార్	షహరీ
శుక్రవారం (సా)	శనివారం (ఉ)
6.30	4.58


సిఎం వైఎస్ జగన్ ఆధ్వర్యంలో వైసిపిలో చేరిన రవిశంకర్‌రెడ్డి

వైసిపిలో చేరిన టిడిపి నేత రవిశంకర్‌రెడ్డి

ప్రజాశక్తి - చాపాడు

మండల పరిధిలోని టిఒ పల్లె గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు ఎల్.రవిశంకర్‌రెడ్డి బుధవారం రాత్రి సిఎం జగన్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో వైసిపిలో చేరారు. టిడిపిలో ముఖ్య నాయకుడిగా ఉంటూ రాజకీయాల్లో ఎంతో చురుకుగా ఉండే రవిశంకర్‌రెడ్డి వైసిపి సంక్షేమ పథకాల అమలుతో ఏకీభవించి పార్టీలో చేరారు. గతంలో రవిశంకర్‌రెడ్డి వైసిపిలో ఉన్నారు. మళ్లీ సొంతగూటికి చేరారు. ఈ సందర్భంగా రవిశంకర్‌రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి, ఎంపీ అవినాష్‌రెడ్డి గెలుపునకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

అబద్దాలతో మోసం చేసిన జగన్

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు


మాట్లాడుతున్న నజీర్

బుధవారం ప్రొద్దుటూరులో జరిగిన మేమంతా సిధం సభలో ముఖ్య మంత్రి జగన్ అబద్దాలతో ప్రజలను మోసం చేశారని కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి నజీర్ విమర్శించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మాజీ మంత్రి వివేకానందరెడ్డిని హత్య చేయించింది ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి అని ముఖ్యమంత్రి చెల్లెళ్లు షర్మిలమ్మ, సునీతమ్మ స్వయంగా రాష్ట్ర ప్రజలకు బహిరంగంగా చెబుతుంటే, ముఖ్యమంత్రి మోసపూరితంగా మాట్లాడారన్నారు. వివేకానందరెడ్డిని హత్య చేయించింది, హత్య చేసిన వారిని కాపాడుతోంది ముఖ్యమంత్రి అని పులివెందుల వాసులందరికీ తెలుసన్నారు. ఈ ఐదేళ్లపాటు కేంద్రంలోని బిజెపితో కలిసిమెలిసి తిరిగి అన్ని బిల్లులకు మద్దతు పలికి విభజన హామీలు ఏమీ సాధించకుండా ప్రజలను తప్పుదోవ పట్టించారన్నారు. కనీసం సొంత జిల్లా కడపలో స్టీల్‌ఫ్యాక్టరీ స్థాపించలేకపోయారని విమర్శించారు. అన్నీ అబద్దాలు చెప్పిన మిమ్మల్ని ఏవిధంగా నమ్ముకొని ఓటు వేయాలని ఆయన సూటిగా ప్రశ్నించారు. మీ మాయ మాటలను నమ్మె పరిస్థితిల్లో ప్రజలు లేరన్నారు.

బహుభాషా పండితుడు పుట్టపర్తి నారాయణాచార్యులు

- అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం.ఎస్.బేగ్

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

పట్టణంలోని ఆహార విజ్ఞాన శాస్త్ర, సాంకేతిక కళాశాలలో గురువారం పుట్టపర్తి నారాయణాచార్యుల జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్.ఎస్.బేగ్, అధ్యాపకులు, విద్యార్థులు పుట్టపర్తి నారాయణాచార్యుల చిత్రపటానికి పుష్ప నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థులు పుట్టపర్తి నారాయణాచార్యుల జీవిత చరిత్ర గురించి క్లుప్తంగా మాట్లాడారు. కార్యక్రమంలో స్టూడెంట్ ఆక్టివిటీ అధికారి డాక్టర్ రాజేష్, అధ్యాపకులు డాక్టర్ నివేదిత, డాక్టర్ సాయి శ్రీనివాస్, డాక్టర్ రాజశేఖర్, ఎన్.వి.సుబ్బారెడ్డి, కళాశాల విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సిద్ధం సభ విఫలం : 'వరద'

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)


మాట్లాడుతున్న ఎన్.వరదరాజులరెడ్డి

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రొద్దుటూరులో బుధవారం సాయంత్రం చేపట్టిన తామంతా సిద్ధం బహిరంగసభ విఫలమైందని, స్వచ్ఛందంగా ప్రజలు రాలేదని వేరే జిల్లాల నుండి కూడా ప్రజలను పిలిపించుకున్నారని ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి తెలిపారు. గురువారం నెహ్రూ రోడ్డులోని తన కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ సిఎం జగన్మోహన్‌రెడ్డి సొంత జిల్లాలోని సభలు ఇంత పేలవంగా ఉంటే రాష్ట్రంలో పరిస్థితి ఏమిటని విమర్శించారు. ఎన్నికల తర్వాత వైసిపి కనుమరుగవుతుందని తెలిపారు. కూటమి గురించి మాట్లాడుతున్న జగన్ గత ఐదు సంవత్సరాలు కేంద్ర పెద్దల చుట్టూ ప్రదక్షిణలు చేయలేదా అన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ఏ రోజు ఢిల్లీకి వెళ్లలేదని, కేవలం కేసులు, సొంత పనుల కోసమే వెళ్లారన్నారు. 2019 ఎన్నికల తర్వాత అధికారం చేపట్టిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని దోచుకుని అప్పులపాల్జేశారన్నారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం కోసమే ఈ కూటమి ఏర్పడిందని తెలిపారు. ప్రొద్దుటూరు సభలో వివేకానందరెడ్డి హత్య గురించి మాట్లాడుతూ బాబాయిని చంపినవాళ్లను పక్కనపెట్టుకొని చంద్రబాబు, వివేకానందరెడ్డి కూతురు, అల్లుడి మీద మాట్లాడడం సిగ్గుచేటున్నారు. వివేకా హత్య కేసులో నిందితులను ఇప్పటికే సీబీఐ అరెస్టు చేసిందని, వివేకా హత్య కేసులో దోషులను వెంటపెట్టుకుని తిరిగేది జగన్మోహన్‌రెడ్డినే అన్నారు. 2024 ఎన్నికల్లో టిడిపి అధికారం చేపట్టబోతుందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, నాయకులు ఘంటసాల వెంకటేశ్వర్లు, చౌటపల్లె లక్ష్మిరెడ్డి, జనసేన నాయకులు సుంకర మురళి పాల్గొన్నారు.

రేపు కొమ్మలూరులో తిరుణాల

ప్రజాశక్తి - ఖాజీపేట

మండలం పరిధిలోని కొమ్మలూరు గ్రామంలో శనివారం రామలింగ చౌడేశ్వరి అమ్మ వారి తిరుణాలను ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా రాత్రి అమ్మవారి ఊరేగింపు కార్యక్రమంతోపాటు అన్నప్రసాద వినియోగం ఉంటుందన్నారు. శ్రీఅక్షయ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి యాజమాన్యం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయనున్నట్లు ఆ ఆస్పత్రి సిబ్బంది తెలిపారు.

వృద్ధులను ఆదరించాలి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

నిరాదరణకు గురైన వృద్ధులను, పేదలను, నిస్సహాయులను ఆదరించాలని ప్రాణదాత సేవా సమితి చైర్మన్ సునీల్ పేర్కొన్నారు. యనమల చెన్నారెడ్డి జ్ఞాపకార్థం ఆయన కుమారుడు డాక్టర్ చెన్నకేశవరెడ్డి, డాక్టర్ మల్లిక దంపతులు గురువారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవ ద్వారానే మంచి గుర్తింపు వస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ సేవాదృక్పథాన్ని అలవరచుకోవాలని కోరారు. కార్యక్రమంలో నారాయణరెడ్డి, వేణు, రాజు, న్యాయవాది సుమంత్ పాల్గొన్నారు.

వ్యక్తిగత శుభ్రతతో వ్యాధులు దూరం

ప్రజాశక్తి - ఖాజీపేట

ప్రతిరోజూ చేతులను శుభ్రంగా కడుక్కోవడం వల్ల వ్యాధికారక క్రిములు తొలగిపోయి సంపూర్ణ ఆరోగ్యంతో ఉండొచ్చు అని డేటాల్ బనేగా స్వస్థ ఇండియా స్టేట్ ప్రోగ్రాం మేనేజర్ కుమారి తెలిపారు. సార్డ్స్, గ్రామాలయ ఆధ్వర్యంలో ఖాజీపేట కేజీబివిలో గురువారం 'డేటాల్ స్కూల్ హైజీన్ ఎడ్యుకేషన్' లో భాగంగా వ్యక్తిగత పరిశుభ్రత మీద అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా కుమారి మాట్లాడుతూ తినడానికి ముందు, బాత్‌రూమ్‌కు వెళ్లి వచ్చిన తర్వాత చేతులు శుభ్రం చేసుకోవడం ఎంతో మంచిదన్నారు. ఇలాంటివి చిన్న వయసు నుండే అలవాటు చేయాలన్నారు. చేతుల పరిశుభ్రత లేకపోవడం వల్ల ప్రతి సంవత్సరం అతిసార, శ్వాస కోశ సంబంధ వ్యాధులతో పిల్లలు అధిక సంఖ్యలో మరణిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో డిబిఎస్ఐ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ విష్ణువర్ధన్, కెజిబివి ప్రిన్సిపల్ భార్గవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'సీమ'కు జగన్ చేసిందేమీలేదు

ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) :రాయలసీమకు సిఎం జగన్ ప్రభుత్వం చేసిందేమీలేదని రాయలసీమ పరిరక్షణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ములపాకు ప్రతాప్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అప్పటి ప్రతిపక్ష నేతగా జగన్ 2019 ఎన్నికల సమావేశం సందర్భంగా పుట్టపర్తి సర్కిల్లో ప్రొద్దుటూరును జిల్లా చేస్తామని ప్రకటించారని, పాల ఫ్యాక్టరీని, మెడికల్ కాలేజీని నిర్మిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. బుధవారం ప్రొద్దుటూరుకు వచ్చినా వాటి ప్రస్తావన లేకపోవడం దారుణమన్నారు. రాజోలు రిజర్వాయర్, ఉక్కు ఫ్యాక్టరీ ప్రస్తావన లేదన్నారు. కేవలం రాజకీయం కోసం వచ్చినట్లు మాటాడారని ప్రతాప్‌రెడ్డి తెలిపారు. రాయలసీమ వ్యాప్తంగా బస్సు యాత్ర చేస్తున్న జగన్ రెడ్డి రాయలసీమకు సంబంధించిన ప్రాజెక్టులు, ఫ్యాక్టరీల గురించి పూసే లేదన్నారు. అభ్యర్థులను గెలిపించండని చెప్పడమే తప్ప రాయలసీమ అభివృద్ధి కార్యక్రమాలకు ఎలాంటి హామీలు ఇవ్వడం లేదన్నారు.

ఖైదీలు సత్ప్రవర్తనతో మెలగాలి

జమ్మలమడుగు రూరల్ : ఖైదీలు సత్ప్రవర్తనతో మెలగాలని జమ్మలమడుగు జూనియర్ సివిల్ కోర్ట్ జడ్జి భార్గవి కోరారు. సబ్ జైల్‌లో గురువారం ఖైదీలకు న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. స్థానిక సబ్ జైలును జడ్జి సందర్శించారు. సబ్ జైల్ సూపరింటెండెంట్, న్యాయవాది పాలాజి రవి, బివి సుబ్బారావు, జైల్, కోర్ట్ సిబ్బంది పాల్గొన్నారు.


వేలం ప్రకటన

వై.యస్.ఆర్ జిల్లా, ప్రొద్దుటూరు మండలం, ప్రొద్దుటూరు టౌన్‌లో వున్న శ్రీకృష్ణ గీతాశ్రమము లకు సంబంధించి **4/636, 4/637, 4/647, 4/648, 4/655, 4/656, 4/663, 4/663-up, 4/669, 4/670, 4/677-up, 4/693, 4/697, 4/701, 4/703** అనే డోర్‌నెంబర్లు గల ఇండ్లు/ రూములు/ బిల్డింగ్‌లను బాడుగకు ఇవ్వడానికి గాను 10-4-2024 బుధవారం మధ్యాహ్నం 3గం॥ నుండి శ్రీకృష్ణ గీతాశ్రమం నందు బహిరంగ వేలము నిర్వహించబడును. ఆసక్తి గల వారు వేలంలో పాల్గొనాలని కార్యనిర్వహణాధికారి తెలియజేశారు.

సి.శంకర్ బాలాజీ
కార్యనిర్వహణాధికారి
శ్రీకృష్ణ గీతాశ్రమం

టిడిపిలో 50 కుటుంబాలు చేరిక

ప్రజాశక్తి - మైదుకూరు


కండువా వేసి టిడిపిలోకి ఆహ్వానిస్తున్న పుట్టా సుధాకర్ యాదవ్

మండల పరిధిలోని ఎన్.ఎర్రబల్లె పంచాయితీ సుంకలగారిపల్లె గ్రామానికి చెందిన 50 కుటుంబాలు గురువారం టిడిపిలో చేరాయి. వీరికి నియోజకవర్గ టిడిపి అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పుట్టా మాట్లాడుతూ పార్టీపై అభిమానం ఉంచుకొని తెలుగుదేశం పార్టీలోకి రావడం సంతోషమన్నారు. ప్రతి ఒక్కరూ కష్టపడి టిడిపి గెలుపు కోసం కృషి చేయాలన్నారు. అంబటి వెంకటశివారెడ్డి, అంబటి శివశంకర్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, లక్ష్మిరెడ్డి, జయరామిరెడ్డి, పాలెంరెడ్డి చిన్నపరెడ్డి, పాలెంరెడ్డి నాగేందర్ రెడ్డి, గంగాధర్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి ఇతరులు పార్టీలో చేరిన వారిలో ఉన్నారు.

30న మాజీ జడ్‌పిటిసి గోవింద్‌రెడ్డి టిడిపిలో చేరిక

ఖాజీపేట : ఖాజీపేట మాజీ జడ్‌పిటిసి ఇరగంరెడ్డి గోవింద్‌రెడ్డి ఈనెల 30న టిడిపిలో చేరనున్నట్లు ఆ పార్టీ శ్రేణులు తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఈనెల 30న మైదుకూరులో నిర్వహించనున్న బహిరంగ సభలో చేరుతారని తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు బహిరంగ సభకు తరలి రావాలని పిలుపునిచ్చారు.

సిఎం, ఎంపీ దళితులకు క్షమాపణ చెప్పాలి

ప్రజాశక్తి - వేంపల్లె

మేమంతా సిద్ధం బస్సు యాత్రలో దళిత మహిళ అయిన ఎంపిపి లక్ష్మి గాయత్రిని బస్సు పైకి పిలవక పోవడం దారుణమని, ఇందుకు సిఎం జగన్‌మోహన్‌రెడ్డి, ఎంపీ అవినాష్‌రెడ్డి బేషరతుగా క్షమాపణ చెప్పాలని టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, టిడిపి నేత ఎస్వీ జయరామిరెడ్డి డిమాండ్ చేశారు. స్థానిక టిడిపి కార్యాలయంలో బిజెపి, జనసేన నాయకులతో కలిసి వారు విలేకరులతో మాట్లాడుతూ బస్సు యాత్ర సమయంలో దళిత మహిళ ఎంపిపిని పైకి పిలవకుండా అందరూ రెడ్లు మాత్రమే పైకెక్కడం శోచనీయమన్నారు. విలేకరుల సమావేశంలో టిడిపి నాయకులు నిమ్మకాయల మహమ్మద్ దర్బార్, మహ్మద్ ఇనాయితుల్లా, రామాంజనేయులరెడ్డి, రామగంగిరెడ్డి, సుధాకర్ రెడ్డి, వీరబద్ర, డక్కా రమేష్, వేమకుమార్, నాయక్, డివి సుబ్బారెడ్డి, బిజెపి నాయకులు బిజెపి సుష్మా, సుమన్, విజయలక్ష్మి, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి శివకృష్ణ, యువమోర్చ జిల్లా కార్యదర్శి మునగాల చంద్ర, జనసేన నాయకులు వెంకట రామకృష్ణ పాల్గొన్నారు.

హుండీ ఆదాయం రూ.10 లక్షలు

చక్రాయపేట : గండి వీరాంజనేయ స్వామివారి హుండీల లెక్కింపులో 52 రోజులకుగాను రూ.9,89,197, అన్నదానం హుండీ ద్వారా రూ.11,619 ఆదాయం వచ్చిందని ఆలయ అసిస్టెంట్ కమిషనర్ అలవలపాటి ముకుందరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో చైర్మెన్ కావలి క్రిష్ణతేజ, పాలక మండలి సభ్యులు, దేవాదాయ శాఖ సూపర్వైజర్ ప్రసాదరావు, ప్రధాన, ఉప ప్రధాన అర్చకులు కేసరి స్వామి, రాజా స్వామి, ఎపిజిబి మేనేజర్ అశోక్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

మహారాజశ్రీ గౌరవనీయులైన 3వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్, కడప

O.S.No. 834/2023

Shaik Abdul Sattar, S/o Late Shaik Khasim Peera, Muslim, age 42 Years, Carpenter, resident of D.No.8/1451, Agadi Street, Kadapa City, YSR District, A.P.State. ...వాది

Vs

Shaik Chan Basha, S/o Late Shaik Khasim Peera, Muslim, aged 30 years, resident of D.No.8/1451, Agadi Street, Kadapa City, Presently residing at D.No.N-12-097(new), near Viswa Bharathi High School, Agadi Street, Kadapa City, Y.S.R.District. ...ప్రతివాది నెం.2

2వ ప్రతివాదికి దావా సమన్లు

ఇందుమూలంగా మీకు తెలియజేయడమేమనగా, భాగపరిష్కారం కొరకు దాఖలు చేసిన పై దావా, మీ యొక్క హాజరు కొరకు 04.04.2024వ తేదీన ఉదయం గం.10.30ని.లకి పై తెలిపిన కోర్టు నందు వాయిదా ఉన్నది. కావున మీరు స్వయంగా గానీ, మీ తరపున వకీలు ద్వారా గానీ హాజరయ్యి, మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమునందు కేసు తీర్మానించబడును.

//By Order of the Court//

కె.విజయ్ క్రిష్ణ, B.A.,L.L.B.,
వాది తరపు న్యాయవాది, సెల్: 9959887870.

మహారాజశ్రీ గౌరవనీయులైన 3వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్, కడప

I.A.No.581/2023
In
O.S.No. 834/2023

Shaik Abdul Sattar, S/o Late Shaik Khasim Peera, Muslim, age 42 Years, Carpenter, resident of D.No.8/1451, Agadi Street, Kadapa City, YSR District, A.P.State. ...పిటిషనర్/వాది

Vs

Shaik Chan Basha, S/o Late Shaik Khasim Peera, Muslim, aged 30 years, resident of D.No.8/1451, Agadi Street, Kadapa City, Presently residing at D.No.N-12-097(new), near Viswa Bharathi High School, Agadi Street, Kadapa City, Y.S.R.District. ...రెస్పాండెంట్ నెం.2/ప్రతివాది నెం.2

NOTICE TO RESPONDENT NO.2/ DEFENDANT NO.2

ఇందుమూలంగా మీకు తెలియజేయడమేమనగా, తాత్కాలిక నిషేధపు ఉత్తర్వుల నిమిత్తం దాఖలు చేసిన పిటిషన్ మీ హాజరు కొరకు 04.04.2024వ తేదీన ఉదయం గం.10.30ని.లకి పై తెలిపిన కోర్టు నందు వాయిదా ఉన్నది. కావున మీరు స్వయంగా గానీ, మీ తరపున వకీలు ద్వారా గానీ హాజరయ్యి, మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమునందు కేసు తీర్మానించబడును.

//By Order of the Court//

కె.విజయ్ క్రిష్ణ, B.A.,L.L.B.,
పిటిషనర్ తరపు న్యాయవాది, సెల్: 9959887870.

మహారాజశ్రీ మూడవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారికోర్టు, కడప

I.A.No. 929/2021
O.S.No. 599/2020

మద్దిరాల సిద్ధయ్య, తండ్రి యం.వెంకటరాములు, ఇండియన్, హిందూ, వయస్సు 42 సంవత్సరములు, వ్యాపారం, డోర్‌నెం.11/206-6, కాగితాలపెంట, కడప టౌన్, వై.యస్.ఆర్.జిల్లా. ...పిటీషనర్

Vs

1. యస్.షేక్‌షావల్లి తండ్రి సయ్యద్ ఇస్మాయిల్, ఇండియన్, ఇస్లాం, వయస్సు 60 సంవత్సరములు ఆఫీస్‌సబార్డినేట్, ఆఫీస్ ఆఫ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్(ఆర్&బి), కడప డివిజన్, వై.యస్.ఆర్.జిల్లా. ప్రస్తుతం నివాసము, డోర్‌నెం.8/95-3, ప్రకాశ్‌నగర్, కడప టౌన్, హావింగ్ డైడ్ రెప్రజెంటెడ్ బై లీగల్ హెర్స్.
2. శ్రీమతి యస్.షమీమ్,భర్త యస్.షేక్‌షావల్లి, ఇండియన్, ఇస్లాం, వయస్సు 58 సంవత్సరములు, గృహిణి.
3. యస్.బురాదీన్, తండ్రి యస్.షేక్‌షావల్లి, ఇండియన్, ఇస్లాం, వయస్సు 31 సం॥లు, ప్రైవేట్ ఉద్యోగి.
4. యస్.గౌస్ మొహిద్దీన్, తండ్రి యస్.షేక్‌షావల్లి, ఇండియన్, ఇస్లాం, వయస్సు 29 సం॥లు, ప్రైవేట్ ఉద్యోగి,
5. యస్.బాను, తండ్రి యస్.షేక్‌షావల్లి, ఇండియన్, ఇస్లాం, వయస్సు 27 సం॥లు, గృహిణి,
6. యస్.రఖీబీ,తండ్రి యస్.షేక్‌షావల్లి, ఇండియన్, ఇస్లాం, వయస్సు 24 సం॥లు, గృహిణి,
7. యస్.మౌలాలి, తండ్రి యస్.షేక్‌షావల్లి, ఇండియన్, ఇస్లాం, వయస్సు 23 సం॥లు, ప్రైవేట్ ఉద్యోగి,
8. యస్.మునీఫ్, తండ్రి యస్.షేక్‌షావల్లి, ఇండియన్, ఇస్లాం, వయస్సు, వయస్సు 31 సం॥లు, ప్రైవేట్ ఉద్యోగి.

రెస్పాండెంట్స్ నెం.2 నుండి 7 రిసైడింగ్ అట్ డోర్‌నెం. 8/95-3, ప్రకాశ్‌నగర్, కడప టౌన్, కడప జిల్లా. ...రెస్పాండెంట్స్/డిఫెండెంట్స్

రెస్పాండెంట్స్ నెం.5,6,8 అయిన యస్.బాను, యస్.రఖీబీ, యస్.మునీఫ్ గార్లకు నోటీసులు

పిటిషనర్ అయిన మద్దిరాల సిద్ధయ్య గారు పై రాజశ్రీ వారి కోర్టులో మీరు ప్రతివాదులుగా లోన్ బాకీ వసూలు నిమిత్తమై దాఖలు చేసిన దావాలో ఐ.ఏ.నెం.929/2021 ఇన్ ఓ.యస్.నెం.599/2020 నందు మీ హాజరు నిమిత్తమై 08.04.2024 వాయిదా కలదు. కనుక మీరు స్వయంగా కాని, వకీలు ద్వారా కాని పైరాజశ్రీ గారి కోర్టులో 08.04.2024వ తేదీన ఉదయం గ॥10.30 ని॥కు హాజరై మీ అభ్యంతరములు తత్ సంబంధిత దస్తావేజులతో లిఖిత పూర్వకంగా తెలియజేయవలయును. లేనంతట పై కేసు మీ పరోక్షములో తీర్మాణించబడునని తెలియజేయడమైనది.

//కోర్టు వారి ఉత్తర్వుల మేరకు//

టి.వి.యస్.యస్.మూర్తి,
అడ్వకేట్ మరియు నోటరి, కడప-3.

రాజశ్రీ ప్రొద్దుటూరు సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో

O.S.No. 87/2021

గడి నాగసుబ్బారెడ్డి, తండ్రి కీ.శే. శివరామిరెడ్డి, వయస్సు 45, వ్యవసాయం, నివాసం, యెర్రిపాపయ్యగారి గ్రామం, నందలూరు మండలము, వైఎస్ఆర్ జిల్లా. ...వాది

Vs

1. నందిమండలం బాబు, తండ్రి కీ.శే.చిన్న వీరారెడ్డి, వయస్సు 36, వ్యాపారము, నివాసం డోర్‌నెం.15/741-6, బాలాజినగర్, మైదుకూరు రోడ్డు, ప్రొద్దుటూరు టౌన్ మరియు మండలంము, వైఎస్ఆర్ జిల్లా.
2. ఇరగంగరెడ్డి సరస్వతి,W/o వెంకటనరసారెడ్డి, హిందూ, వయస్సు 38 సం॥, గృహిణి, డోర్‌నెం.36/259-ఇ1, మానస కళ్యాణమండపం ఎదురుగా, చిన్నచౌకు, కడప సిటి, వైఎస్ఆర్ జిల్లా.
3. మేరువ వెంకట కిశోర్, S/o ఈశ్వరయ్య, హిందూ, వయస్సు 24 సం॥లు, వ్యవసాయము, R/o ఉప్పరపల్లి గ్రామము, పెద్దపల్లి మజరా, సిద్ధవటం మండలం, కడప జిల్లా.
4. మేరువ మల్లేశ్వరి, W/o పరమేశ్వర బాలాజి, హిందూ, వయస్సు 31 సం॥లు, వ్యాపారము, R/o పెద్దపల్లి గ్రామము, సిద్ధవటం మండలం, కడప జిల్లా.
5. మేరువ సుభాషిని, W/o అనంతరామయ్య, హిందూ, వయస్సు 36 సం॥లు, గృహిణి, R/o పెద్దపల్లి గ్రామము, సిద్ధవటం మండలం, కడప జిల్లా.

...ప్రతివాదులు

పై వాది షెడ్యూలు దాఖలా ఆస్థికి సంబంధించి ప్రతివాదులు అయిన మీ పై Specific దావా వేసియున్నారు. అట్టిదానిపై ప్రతివాదులు అయిన మీరు 08.04.2024న ఉదయం 10.30 గం॥లకు కోర్టులో మాజరై నీ ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకోవలసినది. లేని యెడల నీ పరోక్షమున తీర్మానించడము జరుగునని తెలియజేయడం జరిగినది.

SCHEDULE

ITEM NO.1

Landed properties situated in Kadapa District - Kadapa Registration District - Siddavatam sub-Registration District- Siddavatam Mandal, Peddapalle Panchayath and Village fields,
Survey No.620/2, Extent Ac.0.04 cents or 0.06 hectors, Survey No.621/1, Extent Ac.0.17 cents or 0.068 hectors, Survey No.622/1, Extent Ac.1.00 cents or 0.405 hectors, Survey No.622/2, Extent Ac.0.38 cents or 0.254 hectors, Survey No.623/1, Extent Ac.0.63 cents or 0.255 hectors, Survey No.623/2, Extent Ac.1.65 cents or 0.648 hectors, Survey No.623/3, Extent Ac.1.04 cents or 0.427 hectors,
Total Extent Acs. 4.86 cents with all easement rights.

ITEM NO.2

RCC house property with ground and first floor RCC house ACC 2nd Floor, Situated in Kadapa District, Proddatur Registration District- Proddatur Sub-District- Proddatur Municipality area, Proddatur Village fields, Sy.No.483, Konetikalva Street bounded by;
East: Own wall and further Raasi Sandhu rastha with Pulla Narayanamma, West: Joint wall and house of S.Narayana, North: Public Road, South: 4 1/2 Feet Rastha of S.Narayana with all easment rights.
Within these boundaries East-West: 16 3/4 feet or 5.020 meters and North-South 76 feet or 23.060 meters, with all easment rights.

ITEM NO.3

Landed property situated in Kadapa District-Proddatur Registration District- Proddatur Sub-District- Somulavaripalli Panchayath, Rameswaram Village fields,
Sy.No.272/4, Extent Ac 0.10 cents, Sy.No.272/5, Extent Ac 0.10 cents, Sy.No.272/6, Extent Ac 0.10 cents, Sy.No.272/7A, Extent Ac 0.68 cents and 80 Sq.Links.
Total Extent Ac.0.98 cents and 80 Sq. Links bounded by:
East: Land of Vundela Yellamma, W/o Pedda Muni Reddy, West: Land of Garudadhri Narasimhulu and P.Viswanatha Reddy, North: Land of Badveli Dibba Reddy, South: Bye-pass Road and neighbours Land with all easement rights.

P.BALAJI, Advocate, PRODDATUR.